జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | 2 | అక్టోబర్ | 2025 • పేజీలు : 6



## ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

• జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్ అక్టోబర్ 1, ప్రజాజ్యోతి:** జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ విజయదశమి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజయదశమి పండుగ అనేది ప్రజలు అత్యంత భక్తి, శ్రద్ధలతో జరుపుకునే ముఖ్యమైన పర్వదినమని, ఇది ధర్మం చెడుపై గెలిచిన శుభసూచకమని అన్నారు, నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు దుర్గాదేవి తొమ్మిది రూపాలను ఆరాధించడం విశేషమని, విజయదశమి పర్వదినం సమాజంలో ధర్మం, న్యాయం , సత్యానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని, అదేవిధంగా జిల్లా అభివృద్ధి బాటలో ముందుకు సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రతి ఇంటిలో సుఖసంతోషాలు, ఐశ్వర్యం, సిరిసంపదలు నిండాలని, దుర్గామాత ఆశీస్సులు ఎల్లప్పుడూ లభించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.







# దసరా, గాంధీ జయంతి ఎఫెక్ట్!

• ఇల్లెందు, ప్రజాజ్యోతి

- ఆ మూడు షాపుల వద్ద భారీగా జనం
- అటు మద్యం.. ఇటు చికెన్, మటన్ షాపుల వద్ద బారులు తీరిన ప్రజలు!
- మొక్కులా.. నివాళులా
- దసరా, గాంధీ జయంతితో ప్రజల్లో మీ మాంశ
- గాంధీజీకి గౌరవం దక్కేనా?
- దసరా పండుగ వేళ మద్యం మాంసం నిషేధం ఆగేనా?
- అధికారుల ఆదేశాలు పాటించేనా?

ఇటు దసరా.. అటు గాంధీ జయంతి రెండు ఒకే రోజు రావడంతో ప్రజల్లో సందిగ్ధత నెలకొంది. గాంధీ జయంతి రోజున మాంసం, మద్యం విక్రయాలు కొనసాగించవద్దని ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు ముందస్తుగా జనం అటు మద్యం, ఇటు చికెన్, మటన్ దుకాణాల వద్ద బారులు తీరారు. ఒకవైపు దేశానికి స్వాతంత్రం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి. మరోవైపు ప్రజల కోర్కెలు తీర్చే అమ్మవారి దసరా వేడుకలు ఒకేరోజు రావడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని చెప్పొచ్చు. జాతిపితకు నివాళులు అర్పించే విషయంలో దేశవ్యాప్తంగా 75 సంవత్సరాలుగా గాంధీ జయంతి వేడుకల్లో భాగంగా మద్యం మాంసాన్ని నిషేధిస్తూ వస్తున్నారు. మరోవైపు తెలంగాణలో అతిపెద్ద పండుగైన దసరా ముక్క, చుక్క లేనిదే ప్రజలు ముందడుగు వేయరనేది వాస్తవం. రెండు వేడుకలు నిబంధనలు పక్క అయినప్పటికీ నిషేధమా లేక నిబంధనలా అనే మీమాంశ లో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు.



# అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 1, ప్రజాజ్యోతి:** పాల్వంచ మండల పరిధిలోని తోగూడెం–2 అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అంగన్వాడి కార్యకలాపాలను ప్రత్యక్షంగా పరిశీలించి, పోషణ్ వాటిక న్యూట్రిషన్ గార్డెన్ ఏర్పాటు విషయమై అవసరమైన సూచనలు, సలహాలు అందజేశారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో పోషకాహారానికి తోడ్పడే కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల మొక్కలు నాటాలని, వాటిని సమర్థవంతంగా సంరక్షించడం ద్వారా చిన్నారులు , గర్భిణి, పాలిచ్చే తల్లులకు పౌష్టిక విలువలతో కూడిన ఆహారం అందేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా కలెక్టర్ తల్లి–శిశు ఆరోగ్యంపై చర్చించారు, ముఖ్యంగా ఇంటికి తీసుకెళ్లే పౌష్టికాహారం పంపిణీ విధానం పై సమీక్ష జరిపి, తల్లుల నుండి నేరుగా "బాలామృతం" వినియోగం ఎలా జరుగుతోంది? పిల్లలు తీసుకుంటున్నారా? ఏమైనా సమస్యలు ఉన్నాయా? అన్న అంశాలను

మిగతా 2 లో...

# మావోయిస్టుల డంప్ స్వాధీనం



**చర్ల, అక్టోబర్ 1, (ప్రజాజ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్ లోని బీజాపూర్ జిల్లాలో భద్రతా దళాలు నక్సలైట్ కుట్రను భగ్నం చేశాయి. పామెడ్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని కౌరగుట్ట అడవులలో బుధవారం కోబ్రా 208 బెటాలియన్ నిర్వహించిన శోధన ఆపరేషన్ లో భూమిలో దాచిన పేలుడు పదార్థాలు రోజువారీ వస్తువుల భారీ నిల్వను స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కంచల్ గ్రామ అడవుల్లో ఈ స్వాధీనం జరిగింది అని ఒక పెద్ద సంఘటనకు కుట్ర పన్నేందుకు నక్సలైట్లు ఈ సామగ్రిని సేకరించి దాచిపెట్టారని భద్రతా బలగాలు అనుమానిస్తున్నారు. అయితే భద్రతా దళాల అప్రమత్తత వేగవంతమైన చర్య ఈ కుట్రను సకాలంలో భగ్నం చేసింది.స్వాధీనం చేసుకున్న సామాగ్రి గన్ పౌడర్, బిజిఎల్ సెల్, కార్డెక్స్ వైర్, బిజిఎల్ రౌండ్, ఆర్డిఎక్స్, ఎలక్ట్రిక్ డిటోనేటర్, నాన్–ఎలక్ట్రిక్ డిటోనేటర్,



మిగతా 2 లో...

# భద్రాచలం వద్ద శాంతించిన గోదావరి

• చర్ల, కూనవరం రోడ్డులో రోడ్లపై తగ్గిన వరదతో రాకపోకలు పునరుద్ధరణ



**భద్రాచలం, అక్టోబరు 01,ప్రజాజ్యోతి :** భద్రాచలం వద్ద గోదావరి శాంతించింది. మంగళవారం 50 అడుగులు దాటి ప్రవహించిన వరద నీరు బుధవారం రాత్రి నుంచి తగ్గుముఖం పట్టడం ప్రారంభించింది. మంగళవారం అర్ధరాత్రి 12 గంటలకు 49.50 అడుగులున్న గోదావరి బుధవారం ఉదయం 6 గంటలకు 48.30 అడుగులకు, 9 గంటలకు 47.50, మధ్యాహ్నం ఒంటిగంటకు 46.30, సాయంత్రం 5 గంటలకు 45.50 అడుగులకు తగ్గింది. గురువారం ఉదయంకు వరద మరింత తగ్గే అవకాశం ఉందని నీటిపారుదలశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా భద్రాచలం గోదావరి స్నాన ఘట్టాల వద్దకు భక్తులను స్నానలు చేసేందుకు అనుమతించడం లేదు. కల్యాణకట్ట ముంపుకు గురికావడంతో వందగదుల సత్రం వద్ద తలనీలాలు తీసే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అలాగే దుమ్ముగూడెం మండలం తూరుబాక వద్ద సాయంత్రంకు డైవర్షన్ రోడ్డుపై వరద నీరు తగ్గడంతో రాకపోకలు ప్రారంభమయ్యాయి. అలాగే కూనవరం రోడ్డులోని నెల్లిపాక, మురుమూరు వద్ద రోడ్డుపై వరద నీరు తగ్గడంతో రాకపోకలు పునరుద్ధరించారు.

## మావోయిస్టుల డంప్ స్వాధీనం



(మొదటి పేజీ తరువాయి...)

పటాకులు, బాణసంచా బాంబు (ఇంప్రూవైజ్డ్), బ్యారెల్ లో ఉపయోగించే ఇనుప రాడ్, ఇంప్రూవైజ్డ్ గ్రెనేడ్, క్రిస్టల్ షుగర్, రైఫిల్ బోనెట్, ఇనుప పట్టకారు, ఇనుప రాడ్, కాపర్ కట్టర్, బ్యాటరీ, సోలార్ ఇన్వర్టర్, లిథియం బ్యాటరీ, స్పూల్ వైర్, కాపర్ వైర్, స్టీల్ కంటైనర్, ప్లాస్టిక్ డ్రమ్, స్టీల్ పైపు, ఇనుప ఫైల్, స్టీల్ ప్లేట్, పెద్ద , చిన్న స్టీల్ వైర్, నక్సలైట్ యూనిఫాం, కోబ్రా నమూనా పోరాట దుస్తుల వస్త్రం, పిట్టు, ఎరుపు వస్త్రం, ఆకుపచ్చ వస్త్రం, వెల్క్రో వంటి పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.మావోయిస్టుల సామాగ్రి స్వాధీనం తో పెద్ద ముప్పు తప్పింది అని అధికారులు తెలియచేసారు .

## అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



(మొదటి పేజీ తరువాయి...)

వివరంగా అడిగి తెలుసుకున్నారు. తల్లులు అందిస్తున్న సమాధానాలను విన్న కలెక్టర్, అవసరమైన చోట తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పోషకాహార లోపం రాకుండా అంగన్వాడి కేంద్రాలు కీలకమైన పాత్ర పోషిస్తున్నాయని ప్రతి అంగన్వాడి కేంద్రం సమయానికి ఇంటికి తీసుకెళ్లే పౌష్టికాహారం అందించడంతో పాటు చిన్నారులు ఆహారం తీసుకునేలా పర్యవేక్షించాలని, పోషణ్ వాటికల ద్వారా స్వయం పూర్ణత సాధించడమే లక్ష్యం కావాలి" అని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ, ఎంపీడీఓ, సూపర్వైజర్ అశోక , ఏపీఓ తదితర అధికారులు పాల్గొన్నారు.

## పాల్వంచ విజయ హాస్పిటల్ లో అరుదైన చికిత్స

- 6 కేజీల గడ్డను తొలగించిన డాక్టర్ కిరణ్ కుమార్



**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 1, ప్రజా జ్యోతి**పాల్వంచ పట్టణంలోని స్థానిక విజయ సాయి హాస్పిటల్ నందు అరుదైన శస్త్ర చికిత్స చేసి సుమారు ఆరు(6) కేజీల గర్భసంచి గడ్డను డాక్టర్ ఎం వి ఎస్ కిరణ్ కుమార్ బుధవారం తొలగించారు, ఈ సందర్భంగా వైద్యులు కిరణ్ కుమార్ మాట్లాడుతూ పాల్వంచ, నెహ్రూ నగర్ కు చెందిన ఎస్కే మెహబూబి వయస్సు 39 గల మహిళకు గత కొద్ది కాలంగా గర్భసంచికి సంబంధించి బాధపడుతుండగా మెహబూబి కుటుంబ సభ్యులు విజయ్ సాయి హాస్పిటల్ కి సంప్రదించగా డాక్టర్ కిరణ్ కుమార్ వైద్య పరీక్షలు నిర్వహించగా సుమారు 6 కేజీల గడ్డ గురించి వారి కుటుంబ సభ్యులతో తెలిపిన అనంతరం శస్త్ర చికిత్స ద్వారా గడ్డను తొలగించినట్లు కిరణ్ కుమార్. తెలిపారు ఈ శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన విజయసాయి ఆసుపత్రి సిబ్బందికి డాక్టర్ కు మెహబూబీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

# దసరా, గాంధీ జయంతి ఎఫెక్ట్!

**ఇల్లెందు, అక్టోబర్ 1, ప్రజాజ్యోతి:** ఇటు దసరా.. అటు గాంధీ జయంతి రెండు ఒకే రోజు రావడంతో ప్రజల్లో సందిగ్ధత నెలకొంది. గాంధీ జయంతి రోజున మాంసం, మద్యం విక్రయాలు కొనసాగించవద్దని ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు ముందస్తుగా జనం అటు మద్యం, ఇటు చికెన్, మటన్ దుకాణాల వద్ద బారులు తీరారు. ఒకవైపు దేశానికి స్వాతంత్రం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి. మరోవైపు ప్రజల కోర్కెలు తీర్చే అమ్మవారి దసరా వేడుకలు ఒకే రోజు రావడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని చెప్పొచ్చు. జాతిపితకు నివాళులు అర్పించే విషయంలో దేశవ్యాప్తంగా 75 సంవత్సరాలుగా గాంధీ జయంతి వేడుకల్లో భాగంగా మద్యం మాంసాన్ని నిషేధిస్తూ వస్తున్నారు. మరోవైపు తెలంగాణలో అతి పెద్ద పండుగైన దసరా ముక్క, చుక్క లేనిదే ప్రజలు ముందడుగు వేయరనేది వాస్తవం. రెండు వేడుకలు నిబంధనలు పక్క అయినప్పటికీ నిషేధమా లేక నిబంధనలా అనే మీమాంశ లో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికే ప్రభుత్వం గాంధీ జయంతి రోజున జంతువుల మద్యం నిషేధమని ప్రకటనలు పక్కాగా చేస్తున్నప్పటికీ అవేవీ పట్టనట్లుగా ప్రజలు అమ్మవారికి మొక్కులే తమకు శ్రీరామరక్ష అన్నట్లుగా ముందుకు సాగుతున్నట్లు తెలుస్తుంది. గాంధీ జయంతికి మద్యం, మాంసం నిషేధం అని తెలుసుకుని ఇప్పటికే ప్రజలు ఆయా దుకాణాల వద్ద బారులు తీరి నేటికీ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇక గ్రామాలలో దసరా వేడుకల వేళ తమను ఎవరు ఆపలేరంటూ ముందస్తు ఏర్పాట్లు చేసుకోవడంలో నిమగ్నం అయిపోయారు. మామూలు రోజుల్లోనే గాంధీ జయంతి వేళ మద్యం మాంసం సీక్రెట్ గా విక్రయించే వ్యాపారులు ఇక దసరా వేళ అడ్డు అదుపు లేకుండా తమ వ్యాపారాన్ని నిర్వహించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నట్లు సమాచారం. ప్రజలు జాతిపితకు నివాళులు అర్పిస్తారా.. మొక్కులు చెల్లిస్తారా అనే విషయంపై సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంలో సంబంధిత అధికారులు నిబంధనలను పాటించే విధంగా కృషి చేస్తారా లేక చూస్తూ ఊరుకుంటారా అనే విషయంపై ప్రజల్లో సందేహం నెలకొంది.

### మద్యం షాపులలో క్వార్టర్ పై రూ. 10 అదనపు బాదుడు?

సాధారణంగా ప్రతి వైన్స్ షాపులో కొత్త రకం బ్రాండ్ లను అమ్మకాలు జరుపుతూ, మందు బాబులు అతిగా సేవించే బ్రాండ్ లను బెల్ట్ షాపులకు తరలించడం జరుగుతుంది. ఇటు దసరా.. అటు గాంధీ జయంతి ఒకే రోజు రావడంతో అన్ని రకాల బ్రాండ్ లను ఫుల్ గా నిల్వ ఉంచి క్వార్టర్ పై రూ. 10 అదనపు బాదుతున్నట్లు మందుబాబులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా సెప్టెంబర్ 30, అక్టోబర్ 1, అక్టోబర్ 3 తేదీలలో క్వార్టర్ పై రూ. 10 అదనంగా వసూలు చేస్తామని ముందస్తుగా వైన్స్ షాపుల వారు చెప్పడం జరుగుతుందని మందు బాబులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా ప్రతి పండుగ రోజులలో క్వార్టర్ పై రూ. 10 బాదడం కొనసాగించడం వస్తుందని మందుబాబులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతలా వైన్స్ షాపులలో క్వార్టర్ పై రూ. 10 అదనంగా వసూలు చేస్తున్న విషయం అధికారులు తెలిసి జరుగుతుందా లేక వైన్స్ షాపు నిర్వాహకులు గుట్టుగా కొనసాగిస్తున్నారా అనేది తెలియాల్సి ఉంది.

### పోలీసుల ముందస్తు సూచనలు

దసరా పండుగ, గాంధీ జయంతి రెండు ఒకే రోజు రావడంతో బెల్ట్ షాపులలో మద్యం విక్రయాలు కొనసాగించావద్దని పోలీసులు ముందస్తుగా బెల్ట్ షాపుల నిర్వాహకులకు సూచనలు చేశారు. కాదని విక్రయాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగిందని సమాచారం. ఏది ఏమైనా నేడు దసరా, గాంధీ జయంతి ఒకే రోజు రావడంతో ఇటు మద్యం, అటు మాంసం విక్రయాలను సంబంధిత అధికారులు ఏ విదంగా నియంత్రిస్తారో వేచి చూడాల్సిందే..

## 43 శాతం ఉత్పత్తి సాధించిన ఇల్లందు ఏరియా



**ఇల్లందు, అక్టోబర్ 1, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాకు నిర్దేశించిన 4.42 లక్షల టన్నులకు గాను 1.88 లక్షల టన్నులతో 43 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని ఏరియా జియం వీసం కృష్ణయ్య తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులకు ఓ ప్రకటన ద్వారా వివరాలను వెల్లడించారు. 0.11 లక్షల టన్నుల బొగ్గును రైల్వే మార్గం, 0.69 లక్షల టన్నులు రోడ్డు మార్గం, ఆర్సిహెచ్పి ద్వారా 1.16 టన్నులను రవాణా చేసినట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ నెలలో 3 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేశామన్నారు ఇల్లందు ఏరియాకు కేటాయించిన వార్షిక బొగ్గు లక్ష్యం 18.83 లక్షల టన్నులకు గాను 12.54 లక్షల టన్నులతో 67 శాతం బొగ్గు ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులు, ఉద్యోగులకు జియం అభినందించారు.

## ఘనంగా దేవి శరన్నవరాత్రులు



**జూలూరుపాడు, అక్టోబర్ 1( ప్రజా జ్యోతి)** జూలూరుపాడు మండల కేంద్రంలోని టీచర్స్ కాలనీలో దేవి శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి అందులో భాగంగా 9వ రోజు అమ్మవారు మహిషాసుర మర్దిని గా భక్తులకు దర్శనం ఇచ్చారు పూజారి మధు శర్మ అమ్మవారి అవతారాలను బట్టి రూపాలను ఘనంగా తయారు చేస్తున్నారు. ఈరోజు ప్రత్యేకంగా అమ్మవారిని మహిషాసుర మర్దనిగా అలంకరించారు. భక్తులకు కుంకుమ పూజా కార్యక్రమం జరిపించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారు పూజా కార్యక్రమాలకు హాజరవుతున్న ఆడపడుచులు సుఖశాంతులతో ఉండాలని కోరారు టీచర్స్ కాలనీ దేవి శరన్నవరాత్రుల కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూజలు జరిపించేందుకు అన్ని ఏర్పాట్లను దగ్గర ఉండి చూసుకుంటున్నారు ఈ సందర్భంగా భక్తులు ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు.

## దసరా వేడుకలను జయప్రదం చేయండి





**ఇల్లందు, అక్టోబర్ 1, ప్రజాజ్యోతి:** దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని అక్టోబర్ 2న సింగరేణి గ్రౌండ్ ( బ్లాక్ డైమండ్ స్టేడియం ) లో జరిగే దసరా ఉత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. బుధవారం స్థానిక జెకె సింగరేణి గ్రౌండ్ లో జరిగే దసరా సంబురాల ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దసరా ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. దసరా ఉత్సవాలలో భాగంగా జబర్దస్త్ పేమ్ హైపర్ ఆది, సన్నీ, కెవ్వు కార్తీక్, వినోద్, సింగర్ సిగ్మా హాజరు కానున్నట్లు, వివిధ రకాల నృత్యాలు కూడా ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా జమ్మీ పూజతో పాటు, పాలపిట్ట దర్శనం కూడా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని పోలీస్ శాఖ, ఇల్లందు మున్సిపల్ సిబ్బందికి సూచనలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ కమిషనర్ చింతా శ్రీకాంత్, ఇల్లందు పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, గందె సదానందం, తాటి బిక్షం, జాఫర్, శంకర్, శివరాత్రి ఎల్లయ్య, సుదర్శన్ కోరి, చెన్నూరి శ్రీనివాస్, చెన్నూరి కృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు భద్రాద్రి రామయ్యకు శ్రీరామలీలా మహోత్సవం

- శ్రీరామ మహాపట్టాభిషేకం, శమీపూజ నిర్వహణ
- దసరా మండపం వద్ద ఏర్పాట్లు చేస్తున్న దేవస్థానం అధికారులు



**భద్రాచలం, అక్టోబరు 1,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నేడు విజయదశమి వేడుకలను స్థానిక దసరా మండపంలో నిర్వహించనున్నారు. రాక్షసులపై దైవ శక్తులు పోరాడి విజయం సాధించే రోజే విజయదశమిగా పురాణగాధలు పేర్కొంటున్నాయి. శ్రీరామచంద్రుడు విజయదశమినాడే యుద్ధానికి



బయలుదేరి విజయం సాధించాడని, అలాగే శ్రీరాముడు నవరాత్రి ఉత్సవాలను ఆచరించారని దాని ఫలితంగానే రావణ సంహారం జరిగిందని, దానిని కొనసాగిస్తూనే శ్రీరామలీలా మహోత్సవంలో భాగంగా రావణాసురుని ప్రతిమను దగ్ధం చేస్తుంటారు. శ్రీరామ మహాపట్టాభిషేకం, శమీపూజ నిర్వహణ విజయదశమిని పురస్కరించుకొని నేడు రామాలయంలో స్వామి వారికి శ్రీరామ మహాపట్టాభిషేకం నిర్వహించనున్నారు. అలాగే సాయంత్రం దసరా మండపంలో జమ్మిచెట్టు వద్ద శమీపూజ, ఆయుధపూజ, రావణాసురుని ప్రతిమ దగ్ధం కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

## ఏరియా వైద్యశాలకు రూ.2 లక్షల విలువైన పరికరాల అందజేత

**భద్రాచలం, అక్టోబరు 01,ప్రజాజ్యోతి :** మాజీ ఎమ్మెల్యే భీమపాక భూపతిరావు తృతీయ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు బుధవారం భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు రూ.2 లక్షల విలువ చేసే వైద్య పరికరాలను అందజేశారు. ఒక స్ట్రెచ్చర్, వీల్చెర్, ఈసీజీ మిషన్ను ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ, ఆర్ఎంవో రాజశేఖర్రెడ్డిలకు అందజేశారు. ఈ సందర్భంగా వారికి ఏరియా వైద్యశాల తరపున ధన్యవాదాలు తెలిపారు.

## రాజకీయ పక్షాలతో సమావేశం ఏర్పాటు

- మోడల్ కొడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉంది ఎంపీడీవో రవి.




**జూలూరుపాడు, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి )** జూలూరుపాడు మండల వ్యాప్తంగావివిధ రాజకీయ పక్షాలతోమండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో తాళ్లూరి రవి సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి జూలూరుపాడు ఎస్సై రవి తో పాటు తహసిల్దార్ శ్రీనివాస్ హాజరయ్యారు రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినందున మోడల్ కోడ్ అప్ కండక్ట్ అమల్లోకి వచ్చిందని కోడ్ లో భాగంగా ఎలాంటి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు లబ్ధిదారులకు ఆర్థిక సహాయం ఇలాంటి చేయడం కుదరదని అదేవిధంగా ఎన్నిక ప్రచారం అయిన అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎలాంటి అనుమతులు లేకుండా ప్రైవేట్ బిల్డింగ్ పై రాతలు రాయకూడదని ఫ్లెక్సీలు, ప్రచారం సామాగ్రి,పెట్టకూడదని ప్రచారం సమయంలో ఉదయం పది నుంచి సాయంత్రం ఆరు వరకు మైకులు పెట్టవచ్చని ర్యాలీలు మీటింగులు ఉంటే ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుందని పాంప్లెట్స్ మీద ప్రచురణ కర్త పేరు ప్రింటింగ్ అడ్రస్ కాపీల సంఖ్య ఉండాలని నామినేషన్ వేయడానికి లోపలికి ముగ్గురుని మాత్రమే అనుమతి ఇస్తారని పోలింగ్ స్టేషన్ కు 2500 మీటర్ల దూరంలో మాత్రమే పార్టీల హెల్ప్ బూతులు ఉండాలని సూచించారు.

## ఎవరికి మద్దతు ఇవ్వం. సిపిఎం.

- సింగిల్ గా తేల్చుకుంటాం. కొండపల్లి శ్రీధర్.




**జూలూరుపాడు అక్టోబర్ 1( ప్రజా జ్యోతి )** జూలూరుపాడు మండల కేంద్రంలో బుధవారం స్థానిక కంగాల బుచ్చయ్య భవన్ సిపిఎం కార్యాలయం లో భానోత్ మధు అధ్యక్షతన సిపిఎం మండల కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశం లో సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ సిపిఎం స్థానిక ఎన్నికల్లో ఒంటరిగానే పోటీలో ఉంటుందని ఆశభావం వ్యక్తం చేశారు గతంలో కూడా జూలూరుపాడు మండలలో అనేక గ్రామ పంచాయితీలను ఎంపీటీసీ స్థానాలలో పోటీ చేసి గెలిచినా అనుభవం ఉందని అన్నారు. ఈ మండలలో ని గ్రామాల ప్రజలతో సిపిఎం కు అవినాభవ సంబంధాలు ఉన్నాయ మండలంలో ప్రజలు ఎదురుకుంటున్న సమస్యల పై పోరాటాలు చేసిన ఘనత సిపిఎం కె ఉందని గుర్తు చేశారు సిపిఎం తరుపున గెలిచినా ప్రజా ప్రతినిధులు మండలం లోని భూ సమస్యలు, రోడ్ సమస్య, మంచినీటి సమస్య, పొడుభూముల సమస్య, గ్రామాల్లో మౌలిక సమస్య లపై అనునిత్యం ప్రజా సమస్యలపై అధికారుల ద్వారా ప్రభుత్వం పై పోరాటం చేశారు అని అన్నారు అలాంటి పోరాటం వారసత్వం కలిగిన పార్టీని రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు సిపిఎం కు పట్టం కట్టెందుకు సిద్ధం గా ఉన్నారని అన్నారు అదేవిదంగా మండలం లో ఉన్న అన్ని పార్టీలు కలిసి వచ్చే లౌకిక పార్టీలతో కలిసి పని చేసేందుకు సిపిఎం సిద్ధంగా ఉందని అన్నారు ఈ సమావేశం లో మండల కార్యదర్శి యాస నరేష్, భానోత్ ఇశ్రా, పద్దం సుగుణ వల్లమల్ల చందర్ రావు మాలోత్ రాములు, పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు, తాటి పద్మ ధరవత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా రామయ్యకు నిత్య కళ్యాణం



**భద్రాచలం, అక్టోబర్ 1, ప్రజాజ్యోతి:** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో బుధవారం సీతారాములకు నిత్య కళ్యాణం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకం నిర్వహించి, బాలభోగం నివేదన చేశారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను బేడ మండలానికి తీసుకొని వచ్చి సాంప్రదాయబద్ధంగా కళ్యాణం జరిపారు. స్వామివారి వంశ ప్రవరను భక్తులకు, భక్తుల గోత్రనామాలను స్వామివారికి విన్నవించారు. అనంతరం సాంప్రదాయవద్దంగా కళ్యాణ క్రతువు జరిపారు. స్వామివారి కల్యాణంలో పాల్గొన్న భక్తులకు స్వామివారి ప్రసాదాలు శేష వస్త్రాలు అందజేశారు. దసరా సెలవు దినాలు కావడంతో స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులకు పోటెత్తారు

## కరోనాతో మృతి చెందిన న్యాయవాది కుటుంబానికి ఆర్థిక సాయం



**భద్రాచలం టౌన్, అక్టోబర్ 1, ప్రజా జ్యోతి:** కరోనా తో మృతి చెందిన న్యాయవాది శ్రీనివాస్ ప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించేందుకు బార్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ప్రతినిధి విష్ణువర్ధన్ రెడ్డి ముందుకు వచ్చారు. ఆయన చొరవతో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుండి వచ్చిన చెక్కును బుధవారం భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవదానం, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ ప్రసాద్ భార్య భరణి కవిత, కుమార్తె మోహితకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, కార్యదర్శి, కార్యవర్గం, సీనియర్ న్యాయవాదులు నందూరి, విద్యాసాగర్, కొడాలి, శ్రీమన్నారాయణ, నాగరాజు, శ్రీనివాస చారి, అంబేద్కర్, ప్రవీణ్ కుమార్, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు..

## ఆది కర్మయోగి అభియాన్ పథకంపై సమీక్ష



**భద్రాచలం, అక్టోబర్ 1, ప్రజా జ్యోతి:** గిరిజన గ్రామాల అభివృద్ధి కోసం చేపట్టిన ఆది కర్మయోగి అభియాన్ పథకాన్ని పగడ్బందీగా అమలు చేయాలని మోటా సెక్రటరీ విబు నాయర్ అధికారులను ఆదేశించారు. న్యూఢిల్లీలో బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీ స్థాయిలో ఆదిశేవా కేంద్రాలు ఏర్పాటు చేసి, యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి వెబ్సైట్లో పొందుపరచాలని సూచించారు. అనంతరం ప్రిన్సిపాల్ సెక్రటరీ తో డేవిడ్ రాజ్ మాట్లాడుతూ ఐటిడిఏ పరిధిలోని 19 మండలాల్లోని 130 పంచాయతీలకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసి పోర్టల్లో అప్లోడ్ చేయడంతో పాటు, ఆదిశేవా కేంద్రాల ద్వారా ఇంటింటికీ వెళ్లి సమాచారం సేకరణ పూర్తి చేశామన్నారు. ఈ సమీక్షలో ఐటిడిఏ అధికారి సున్నం రాంబాబు తో పాటు సిబ్బంది కార్తీక్, కళ్యాణ్ పాల్గొన్నారు.

## ప్రజలందరూ దసరా పండుగను ఆనందంగా జరుపుకోవాలి

- భద్రాచలం ఐటిడిఏ పిఓ బి రాహుల్



**భద్రాచలం, అక్టోబర్ 1, ప్రజా జ్యోతి:** ప్రజలందరూ దసరా పండుగను సుఖ, సంతోషాలతో గెలుపుకోవాలని భద్రాచలం ఐటిడిఏ పిఓ బి రాహుల్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. హిందువులు దసరాను ప్రధాన పండుగగా భావిస్తారని, తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు, పదవ రోజు విజయదశమి (దసరా)ను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారని పిఓ పేర్కొన్నారు గిరిజనులు, గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు సేవలందిస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఆదివాసీ కుటుంబాలు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఐటిడిఏలో పని చేస్తున్న అధికారులు, సిబ్బందికి దసరా శుభాకాంక్షలు తెలిపారు. పెద్దలు చెప్పిన చరిత్ర ప్రకారం రాముడు రావణుడిపై గెలిచిన సందర్భమే కాకుండా, పాండవులు వనవాసం ముగించుకొని జమ్మి చెట్టు వద్ద దాచిన ఆయుధాలను తిరిగి పొందిన రోజుకూడా ఇదేనని గుర్తుచేశారు. ఈ సందర్భంగా రావణ వధ, జమ్మి ఆకుల పూజ చేయడం ఆనవాయితీగా ఉన్నదని ఆయన అన్నారు.

## నాగరాజు వైద్యం కోసం రూ. 25 వేల దాతల సహకారం



**భద్రాచలం, అక్టోబర్ 1, ప్రజా జ్యోతి:** రాజుపేట కాలనీకి చెందిన చంద్రుగొండ నాగరాజు లివర్ వ్యాధితో బాధపడుతూ భద్రాచలం ఏరియా హాస్పిటల్లో చికిత్స పొందుతున్న సందర్భంలో, ఆర్థిక ఇబ్బందుల కారణంగా మెరుగైన వైద్యం చేయించుకోలేకపోతున్న పరిస్థితి సోషల్ మీడియాలో పంచుకోవడంతో దాతలు స్పందించి సహకారం అందించారు. పలువురు దాతలు నగదు రూపంలో రూ.25వేలు అందజేయగా, కొందరు బియ్యం కూడా విరాళంగా ఇచ్చారు. ఈ సహాయానికి బాధితుడు నాగరాజు కుటుంబ సభ్యులతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసి సహాయం అందేలా కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## దసరా పండుగను శాంతియుతంగా జరుపుకుందాం

- భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్




**భద్రాచలం, అక్టోబర్ 1, ప్రజా జ్యోతి:** విజయదశమి పండుగను శాంతియుతంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరుపుకుందామని భద్రాచలం డివిజన్ ప్రజలకు ఏఎస్పీ అన్నారు. డివిజన్ ప్రజలందరూ కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ జరుపుకోవాలని సూచించారు. అక్టోబర్ 4న గోదావరిలో అమ్మవారి విగ్రహాల నిమజ్జనం సందర్భంగా భక్తులు, కమిటీ సభ్యులు పోలీస్ సూచనలు పాటించాలని కోరారు. జమ్మి పూజ, ఆయుధపూజ, రావణదహనం వంటి కార్యక్రమాల్లో భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలి. పూజ ప్రాంగణం దగ్గర వాహనాలు నిలపవద్దని, డీజేలకు అనుమతి లేదన్నారు. రావణదహనం సందర్భంగా తొక్కిసలాటలు, అగ్నిప్రమాదాలు జరగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సెలవులకు ఊరు వెళ్ళే వారు స్థానిక పోలీసులకు, నమ్మకమైన వారికి సమాచారం ఇవ్వాలని ఏఎస్పీ సూచించారు.

## వలస ఆదివాసీలకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు



**చర్ల, అక్టోబర్ 01:(ప్రజా చర్ల ):** చర్ల మండలంలో బుధవారం తిమ్మిరిగూడెం గ్రామంలో జరిగిన సమావేశంలో ఆదివాసీల హక్కులను హరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ ఆదివాసులు భారతదేశంలో ఎక్కడ నివసించినా ఆదివాసులే అవుతారు అని కానీ కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు వలస ఆదివాసులకు హక్కులు కల్పించకుండా అడ్డుపడుతున్నారని విమర్శించారు.భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల రక్షణకు తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. అడవుల్లో ఉన్న సహజ సంపదకు రక్షకులుగా ఉన్న ఆదివాసీలను అడవికి దూరం చేసి సహజ సంపదను దోపిడీ చేయాలని కుట్ర కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు.ఆదివాసీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా వలస ఆదివాసులకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు .వలస ఆదివాసుల స్థానిక ఆదివాసుల భూముల జోలికి ఫారెస్ట్ అధికారులను రావద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఆదివాసులకు అండగా సిపిఎం పోరాడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్,మండల కార్యదర్శి మచ్చ రామారావు, మండల కమిటీ సభ్యులు బందెల చంటి, దొడ్డి హరినాగవర్మ, శ్యామల చంద్రం,ఇరప ముత్తయ్య,మడకం రాజు, జోగయ్య,రవి,బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ విజయకేతనం ఎగర వెయ్యాలి

- - అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు
- - గ్రామాల్లో సర్పంచ్ ఎంపీటీసీలు ఎమ్మెల్యే అభ్యర్థితో సమానం
- - అన్ని స్థానాలు గెలుచుకొని కేసీఆర్ కు కానుకగా ఇద్దాం





**చంద్రుగొండ అక్టోబర్ 1 ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం లో బుధవారం దామరచర్ల ఎస్ఆర్ గార్డెన్ లో చంద్రుగొండ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశ్వరావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారం చేపట్టిన తర్వాత ప్రజలకు మొండి చేయి చూపించిందన్నారు. ముఖ్యంగా రైతులకు యూరియా ఇవ్వటంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. కావున బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సమన్వయంతో పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేలా అన్ని స్థానాలు గెలిచి కెసిఆర్ కు కానుకగా ఇద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు దారా వెంకటేశ్వరరావు, సంగొండి రాఘవులు, సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, సొసైటీ డైరెక్టర్లు ఉన్నం నాగరాజు, రామిశెట్టి సరళ, గుగులోత్ రాందాస్, మండల నాయకులు నరుకుల్ల వాసు, గాదె లింగయ్య, సూర వెంకటేశ్వర్లు, బీరకాయల వెంకటేశ్వర్లు భూపతి రమేష్, రామారాజు, కేలోత్ శ్రీనివాస్ నాయక్, పాండ్ల అంజన రావు, పూసం వెంకటేశ్వర్లు, బడికల శ్రావణ్, పత్తిపాక వెంకటేశ్వర్లు, సయ్యద్ గఫార్, యాకూబ్, భూపతి శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ ను అభివృద్ధి చేసుకుందాం

- ఆర్థికంగా భరోస కలుగుతుంది
- మంత్రి తుమ్మల కృషితో రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంట
- ఈనెల 4వ తేదీ శనివారం రాష్ట్రవ్యాప్త ఆయిల్ ఫామ్ రైతు సదస్సు...
- ఆలపాటి రామచంద్ర ప్రసాద్.... తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫామ్ గ్రోయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు





**అశ్వారావుపేట, అక్టోబర్ 01,ప్రజా జ్యోతి:** ఆయిల్ ఫామ్ ను అభివృద్ధి చేసుకునేందుకు అవసరమైన అన్ని అవకాశాలను ప్రభుత్వపరంగా ఇచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫామ్ గ్రోయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ అన్నారు. అశ్వారావుపేట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఆవరణంలో ఆలపాటి రామచంద్ర ప్రసాద్ బుధవారం పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతును ఆర్థికంగా నిలబెట్టేందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్ని విధాలుగా కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 30 జిల్లాలలో ఆయిల్ ఫామ్ పంటకు నేలలు అనుకూలంగా ఉన్నాయని ప్రభుత్వ సహకారం తో రానున్న రోజుల్లో 10 లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంటను వేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. సిద్దిపేట, నార్మెట్ట, కల్లూరు గూడెం, జనగాం లలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఫ్యాక్టరీలను అందుబాటులోకి తీసుకురానుందన్నారు. ఆయిల్ ఫామ్ గెలల ధర టన్నుకు 20వేలు తగ్గకుండా ఉండేలా మంత్రి తుమ్మల కేంద్ర మంత్రులు అధికారులతో నిరంతరం చర్చిస్తున్నారన్నారు. ఆర్థిక భరోసా ఇచ్చే ఆయిల్ ఫామ్ పంటను నూతనంగా వేసుకునే రైతులకు అవగాహన కల్పించేందుకు ఈనెల 4 తేదీ శనివారం ఉదయం 10గంటలకు దమ్మపేట మండలంలోని లింగాలపల్లి గ్రామంలో మద్దినేని వెంకట్ తోటలో రాష్ట్రస్థాయి సదస్సు ఆయిల్ ఫామ్ గ్రోయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, దీనికి రాష్ట్రం నలుమూలల నుండి రైతులు హాజరుకానున్నారన్నారు . ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆయిల్ ఫేడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, అశ్వారావుపేట, సత్తుపల్లి, కొత్తగూడెం శాసనసభ్యులు జారే ఆదినారాయణ, మట్టా రాగమయి, కూనంనేని సాంబశివరావు, తదితరులు హాజరుకానున్నారన్నారు. ఈ రైతుసదస్సులో ఆయిల్ ఫామ్ పంట అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, ఇంకా అవసరమైన చర్యలపై రైతులందరితో చర్చిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, బండి భాస్కర్, మొగళ్ళపు చెన్నకేశవరావు, కె వి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్లకు యూనిఫామ్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం

**టేకులపల్లి,అక్టోబర్ 01,ప్రజాజ్యోతి:** టిప్పర్ లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో డ్రైవర్లు పట్ల ప్రేమానుభూతి వ్యక్తం చేస్తూ ప్రతి ఏడు మాదిరిగానే దసరా పండుగను పురస్కరించుకొని బుధవారం దుస్తులు ఎమ్మెల్యే కోరం కనకయ్య పంపిణి చేశారు. సుక్కాలబోడు వద్ద అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్న ఆయన లారీల యార్డు వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లారీ డ్రైవర్లు లోడింగుకు వెళ్ళే సమయంలో ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు.మితి మీరిన వేగంతో వెళితే ప్రమాదాలు జరుగుతాయి అని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు వలన యార్డులో ఎటువంటి చోరీలకు అవకాశం ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవవధ్యక్షులు కోరం సురేందర్,అసోసియేషన్ అధ్యక్ష,నెలవెల్లి నరసింహారావు,కార్యదర్శులు వెంకట్ ,లారీ ఓనర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ కె ఎస్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతిభా పురస్కారాలు

- ఉత్తమ ప్రతిభ కనపరి చిన విద్యార్థులకు నగదు పురస్కారం
- పేద మెడిసిన్ విద్యార్థులకు ఉపకార వేతనం అందజేత







**చర్ల, అక్టోబర్ 01(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో బుధవారం ఎస్ కె ఎస్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో చర్ల మండలానికి చెందిన పదిమంది ఏంబిబిఎస్ చదువుతున్న నిరుపేద విద్యార్థులతో పాటు ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎస్ కే ఎస్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలను పంపిణీ చేశారు. బుధవారం స్థానిక శ్రీనివాస కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమం లో సంస్థ వ్యవస్థాపకులు షేక్ షాజహాన్ అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథులుగా భద్రాచలం విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ నవజీవన్, చర్ల అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ ప్రభాకర్ రావులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పేద విద్యార్థులకు ఉపకార వేతనాలను అందించడం అభినందనీయమన్నారు. షాజహాన్ – ముంతాజ్ దంపతులు ఏజెన్సీ ప్రాంతంలోని విద్యా రంగానికి చేస్తున్న సేవ మరువ లేనిదని పేర్కొన్నారు. వారు తమ సంపాదనలో కొంత భాగాన్ని పేద విద్యార్థుల చదువులకు వెచ్చించడం సంతోషకరమన్నారు. ఇటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది విద్యార్థుల చదువులకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మెడిసిన్ చదువుతున్న పదిమంది విద్యార్థులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున ప్రతిభా పురస్కారాలను పంపిణీ చేశారు. ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలలో మంచి ప్రతిభ కనపరిచిన 33 మంది విద్యార్థులకు నగదు తో పాటు జ్ఞాపికలను అందజేశారు. ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత పొందిన వారికి 3500, ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణత పొందిన వారికి 3000, తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణత పొందిన వారికి 2500 నగదు తో పాటు జ్ఞాపకలను అందజేశారు. ఈ సందర్భంగా 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ అలు పెరగకుండా శ్రమించి విద్యుత్ అందిస్తున్న 24 మంది విద్యుత్ శాఖ కార్మికులు, ఉద్యోగులకు ఆత్మీయ సత్కారం చేశారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న పూజారిగూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిట్టిపోతుల వేణుగోపాల్ ను ఘనంగా సత్కరించారు. పలు రకాలలో సేవలు అందిస్తున్న సామాజిక వేత్తలు నలుగురికి, సీనియర్ సిటిజన్స్ 10 మందికి ఆత్మీయ సత్కారాలను చేశారు. జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ లో నాలుగు పసిడి పథకాల సాధించిన చర్ల గ్రామానికి చెందిన గాలి రామ్మోహన్ రావును సన్మానించారు. కొయ్యూరు గ్రామానికి చెందిన హిజ్రా అమ్ములు పదివేల రూపాయల నగదును ఒక మెడిసిన్ విద్యార్థినికి అందజేశారు. ఇకపై తాను కూడా నాలుగు సంవత్సరాలు పాటు క్రమం తప్పకుండా ఒక మెసిసిన్ విద్యార్దినికి పదివేల నగదును అందించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఏఈ వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖ అధికారి పరిటాల వెంకటరమణ, రౌతు నరసింహారావు, చీమలమర్రి మురళీ కృష్ణ, చింతూరి వెంకటరావు, ఎర్రంకి రామారావు, హెచ్ జి వి ప్రసాద్, వర్మ రాజు, నీలి ప్రకాష్, దొడ్డ ప్రభుదాస్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలు అమ్మ ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలి



**జూలూరుపాడు, అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి ):** జూలూరుపాడు మండల కేంద్రంలో మాచినేనిపేట తండా గ్రామంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జూలూరుపాడు మండల కేంద్రంలో ప్రజలు ఆయురారోగ్యాలతో శుబీక్షంగా ఉండాలని పార్దించారు. దేవి ఊరేగింపులో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చేసుకోవద్దని పలు సూచనలు చేశారు అంతేకాకుండా స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అన్నిస్థానాలలో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# సమన్వయంతో పనిచేసి అభ్యర్థులను గెలిపించుకోవాలి

- అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



**ములకలపల్లి, అక్టోబర్ 01, ప్రజా జ్యోతి:** స్థానిక సంస్థల ఎన్నికలలో కార్యకర్తలంతా సమన్వయంతో పని చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అనుసరించాల్సిన విధానాలు, వ్యూహాలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రతి మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గానికి తొమ్మిది మంది సభ్యులతో ఒక కమిటీ ఏర్పటు చేసారు. అభ్యర్థుల ఎంపిక బాధ్యత కమిటీలదే అని అన్నారు. ఎంపిక చేసిన అభ్యర్థుల ను గెలిపించే వరకు కమిటీలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని గ్రామ స్థాయిలో ప్రజలను సమన్వయ పరుస్తూ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయకేతనం ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ గారుమాజీ జెడ్పిటిసి జిల్లా నాయకులు బత్తుల అంజి, నాయకులు గాదే తిరుపతి రెడ్డి, కారం సుదీర్, నాగళ్ళ వెంకటేశ్వరరావు, పర్వతనేని అమర్నాధ్, కరుటూరి కృష్ణ, బాల అప్పారావు, మడకం చిరుమప్ప, పాలకుర్తి రవి, సురభి రాజేష్, మడకం శ్రీను, మీడియం బుల్లబ్బాయి, నాయకులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు, గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్, అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో స్థానిక సంస్థల్లో సత్తాచాటాలి

- కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులతో ప్రజల్లోకి వెళ్ళండి
- మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు





**ములకలపల్లి, అక్టోబర్ 01, ప్రజా జ్యోతి :** రానున్న స్తానిక ఎన్నికల్లో కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీయే వైల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించువాలని అశ్వారావుపేట నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రమైన ములకలపల్లిలో జరిగిన స్థా నిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడా రు. అధికార కాంగ్రెస్ తన రెండు సంవత్సరాల పాలనలో అన్ని విధాలా విఫలం చెందిందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ లలో ఏం ఒక్కటి పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. నేటికి అమలు నోచుకోని బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజల్లోకి తీసుకెళ్ళి ఎండగట్టాలన్నారు. స్థానిక పరిస్థితుల దృష్ట్యా మండల కమిటీ సమన్వయంతో అభ్యర్థులను ఎంపిక చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారా వు, మాజీ ఎంపీపీ మట్ల నాగమణి నాయకులు తాండ్ర రాంబాబు, ఇనుగంటి రాము, నందమూరి సురేష్, తుర్రం శ్రీను, పుష్పాల చంద్రరావు, పుష్పాల సా యి, కోండ్రు సుందర్రావు, కొండవీటి రాజారావు, సడియం పున్నమ్మ, బైటి రా జేష్, వాడె నాగ రాజు, సున్నం సత్యనారాయణ, సున్నం బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించదు

- ఎన్నికల కోడ్ వచ్చింది తస్మాత్ జాగ్రత్త



**టేకులపల్లి,అక్టోబర్01,ప్రజాజ్యోతి:** ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో,ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చింది అని ఎంపీడీఓ కుమారి మల్లీశ్వరి అన్నారు.టేకులపల్లి మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో సహాయ జిల్లా ఎన్నికల అధికారి ఎంపీడీఓ బి. మల్లేశ్వరి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక అన్ని రాజకీయ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ స్కూల్ బయట గోడలపై, ప్రైవేట్ భవనాలపై రాజకీయ పార్టీ, నాయకులకు సంబంధించిన ఫొటోలు, పేర్లుగాని,గుర్తులు, జెండాలు ఉండకూడదని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఒకవేళ ఉంటే వాటిని వెంటేనే తొలగించాలని ఆమె సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు సామాజిక మాధ్యమాల్లో రాజకీయ వ్యాఖ్యలు, చర్చలు, పోస్ట్లు చేయకూడదని, ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనకూడదని ఆమె పేర్కొన్నారు.రాజకీయ నాయకులపై గాని, పోటీ చేయు అభ్యర్థులపై గాని, వ్యక్తిగతంగా ఎటువంటి ఆరోపణలు,విమర్శలు చేయకుండా ఎంపీటీసీ, జడ్పిటిసి,గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో జరిగే విధంగా సహకరించాలని ఎంపీడీఓ కోరారు.

### స్థానిక ఎన్నికల కోడ్ అమలులో ఉంది...

ఎవరైన 50 వేలకు మించి క్యాష్ తీసుకెళ్తే పోలీసులు తనిఖీల్లో సీజ్ చేసే అవకాశం ఉంది.మీరు క్యాష్ తీసుకెళ్లాలి అంటే మీ దగ్గర తగిన పత్రాలు ఉండాలిసిందే.50 వేలకు మించి డబ్బులు ఉంటే జాగ్రత్త గా ఉండండి.మండలంలోని గ్రామాలలో రాజకీయ సభలు నిర్వహించాలంటే పోలీసుల వారి అనుమతి తప్పనిసరి, ఎన్నికల కోడ్ను పుల్లంగించోదని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం అధికారులు, అధికారులు,మండలంలోని అన్ని రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని యువకుడు అదృశ్యం



**ములకలపల్లి, అక్టోబర్ 01, ప్రజా జ్యోతి :** మతిస్థిమితం లేని యువకుడు అదృశ్యమైన ఘటనపై బుధవారం ములకలపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యింది. ఎస్సై మధుప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం అశ్వరావు పేట మండలం బండారిగూడెం గ్రామానికి చెందిన సోడే జోగారావు ఐదు సంవత్సరాల క్రితం ప్రమాదం జరగగా అప్పటి నుండి మతిస్థిమితం కోల్పోయాడు. నాటు మందుకోసం రాజాపురం గ్రామంలోని బంధువుల ఇంటికి వచ్చాడు. శనివారం బంధువుల ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. నాలుగు రోజులుగా వెతికిన ఆచూకీ లభించక పోవడంతో జోగరావు తండ్రి సోడియం దేవయ్య బుధవారం ములకలపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు. దేవయ్య పిర్యాదు మేరకు ఎస్సై మధు ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి చలువాది చేయూత





**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 1, ప్రజా జ్యోతి:** ఏ వ్యక్తి అయినా డబ్బు సంపాదించినంత మాత్రాన ఒకరికి సహాయం చేసే గుణం ఉండాలి, తాను సంపాదించుకున్న దాంట్లో కొంతమంది నిరుపేదలకు ఆర్థిక సహాయం చేయాల నే ఆలోచన కలిగి ఉండటం ఈ రోజుల్లో కొంతమందికి మాత్రమే కలుగుతుంది, ప్రస్తుత రోజులలో పేదలను ఆదుకోవాలని ఆలోచన చేసేవారు నేడు అరుదుగా ఉంటారు, ఎవరైతే నాకేమిటి, ఎవరు ఎలా ఉంటే నాకెందుకులే అని అనుకునే ఈ రోజుల్లో పాల్వంచ పట్టణానికి చెందిన వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్ తాను సంపాదించుకున్న సంపదలో కొంతమేరకైనా నిరుపేదలను ఆదుకోవాలని ఆలోచనకు వచ్చి పట్టణంలోని అనేకమంది పేద విద్యార్థులకు, ఆరోగ్యపరంగా ఇబ్బందులకు గురయ్యే నిరుపేదలకు, తన దగ్గరకు వచ్చి సహాయం చేయాలని ఆశ్రయించిన వారికి తనకున్న దానిలో ఎంతో కొంత ఆర్థిక సహాయం చేస్తూ వస్తున్నారు, ఇప్పటివరకు ప్రకాష్ నిరుపేద ఆర్యవైశ్య కులస్తులకు కూడా తాను అనేకమందికి ఆర్థిక సహాయం చేస్తూ అండగా నిలుస్తున్నారు, ఈ నేపథ్యంలో బుధవారం పాల్వంచ పట్టణంలోని డిఎవి స్కూల్లో ఆయాగా పనిచేస్తూ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న మేకల నాగమణి తన కుటుంబాన్ని పోషిస్తుంది, నాగమణికి తన కుమారుడు మేకల నవీన్ ఇటీవల మామిడికాయలు కోసేందుకు పనికి వెళ్లగా చెట్టుపై నుంచి కింద పడ్డాడు, దీంతో నవీన్ కు తీవ్ర గాయాలు కాగా వైద్య నిమిత్తం నాగమణికి ఉన్న ఒక షెడ్డును అమ్మి తన కుమారుడికి చికిత్స చేయించింది, చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన నవీన్ గత కొంతకాలం నుండి మంచాన ఉండటంతో నవీన్ కు తీవ్రంగా పుండ్లు ఏర్పడ్డాయి, తన కుమారుడిని తిరిగి మళ్ళీ హాస్పిటల్కు తీసుకెళ్దామంటే డబ్బులు లేక ఇబ్బంది పడుతుండడంతో తన వద్దకు వచ్చిన నాగమణి తన కుమారుడి పరిస్థితి తనకు చెప్పుకోవడంతో రూ 31 వేల రూపాయలను నాగమణి కుటుంబానికి చలవదు ప్రకాష్ తన మిత్రుల సహకారంతో ఆర్థిక సహాయం చేశారు, అదేవిధంగా ఆరు నెలల పాటు నవీన్ కు ఉచితంగా మందులు ఏర్పాటు చేస్తానని పాల్వంచకు చెందిన ఒక మెడికల్ షాప్ యజమాని హామీ ఇచ్చినట్లుగా ప్రకాష్ తెలిపారు ,ఈ సందర్భంగా చలువది ప్రకాష్ మాట్లాడుతూ ఎవరైనా నిరుపేదలు తన వద్దకు వచ్చి ఆర్థిక సహాయం కావాలని కోరితే తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు, హాస్పటల్లో ఎవరైనా నిరుపేదలు వైద్యం కోసం డబ్బులు లేక ఇబ్బందులు పడుతుంటే వారి బాధలను తాను అర్థం చేసుకొని తనకున్న దాంట్లో కొంతమేరకు సహాయం చేసుకుంటూ వస్తున్నానన్నారు, భగవంతుడు మనకు ఇచ్చిన దాంట్లో ఎంతో కొంత ఎదుటివారికి సహాయం చేస్తేనే మన జీవితానికి అర్థం ఉంటుందన్నారు, కావున ధనికులుగా ఉన్న ఎవరైనా పేదలకు సాయం చేస్తూ ముందుకు రావాలని , అదేవిధంగా పుట్టినరోజు, వివాహ వేడుకలు అర్భడంగా జరుపుకోకుండా ఆరోజు కొంతమంది నిరుపేదలకైన సహాయం చేస్తే భగవంతుడు అన్ని విధాల ఏదో ఒక రూపంలో భగవంతుడు మనకు మేలు కలుగు చేస్తారనేది తనకున్న నమ్మకమని అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రకాష్ సతీమణి రాజ్యలక్ష్మి, బచ్చు మూర్తి, డోగి పర్తి నగేష్, డి మణి సాయి, సాయి లిఖిత్ సాయి వర్షిత్, సాయి రోహన్, ప్రేమ్ కుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం...ప్రాణదానం!


- లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే జారే
- సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన లైన్స్ క్లబ్ అధ్యక్షులు లక్కినేని నరేంద్రబాబు






**అశ్వారావుపేట, అక్టోబర్ 01, ప్రజా జ్యోతి:** అవసరమైన సమయంలో రక్తాన్ని అందించడం ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, లైన్స్ క్లబ్ అధ్యక్షులు లక్కినేని నరేంద్రబాబు అన్నారు. బుధవారం అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే జారే ప్రారంభించారు.ఈ రక్తదాన శిబిరంలో లైన్స్ క్లబ్ సభ్యులతో పాటు పలువురు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని బాధ్యతగా ప్రతి ఒక్కరు రక్తదానాన్ని ప్రోత్సహించి ప్రాణదాతలు కావాలన్నారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన లైన్స్ క్లబ్ సభ్యుల్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, లైన్స్ క్లబ్ సభ్యులు సూర్య ప్రకాష్ రావు దూపకుంట్ల దుర్గారావు, సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి సత్యనారాయణ, తుమ్మ రాంబాబు,జూపల్లి ప్రమోద్, మిండా హరిబాబు పలువురు లైట్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లిచీ పండ్ల తొక్క తీసి ఆస్వాదించడం ఎలా



లీచీ అనేది ఏడాది పొడవునా తినగలిగే రుచికరమైన ఉష్ణమండల పండు. కొన్నిసార్లు దీనిని "లిచీ" లేదా "ఎలిగేటర్ స్ట్రాబెర్రీ" అని పిలుస్తారు, ఇది చైనాకు చెందినది కానీ యునైటెడ్ స్టేట్స్‌లోని కొన్ని ప్రాంతాలలో కూడా పెరుగుతుంది. తాజా లీచీని సాధారణంగా ఆసియా మార్కెట్లలో చూడవచ్చు. గట్టి, ఎగుడుదిగుడుగా ఉండే పొట్టు కింద తినలేని రాయి - పండు యొక్క విత్తనం చుట్టూ తీపి స్ట్రాబెర్రీ-పుచ్చకాయ రుచితో లేత తెల్లటి మాంసం ఉంటుంది. లీచీని పచ్చిగా లేదా ఫ్రూట్ సలాడ్‌లు, సాస్‌లు, డెజర్ట్‌లు మరియు పానీయాలకు అద్భుతమైన అదనంగా తినవచ్చు; దీనిని జెల్లీగా కూడా తయారు చేయవచ్చు. మీరు లీచీని తినడానికి లేదా ఉడికించడానికి ముందు, ఈ సున్నితమైన పండ్లను ఎలా ఎంచుకోవాలో మరియు తొక్క తీయాలో తెలుసుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది.

### లిచీని ఎలా ఎంచుకోవాలి

లీచీ పండు గిన్నెది స్ప్రూస్ ఈట్స్ / మాక్స్వెల్ కోజ్జి చెట్టు నుండి కోసిన తర్వాత లిచీ పండు పక్వానికి రాదు. ఇది పులియబెట్టడం కూడా ప్రారంభిస్తుంది, కాబట్టి మీరు తాజా పండ్లను మాత్రమే ఎంచుకుని, ఒక వారం లోపు దానిని ఉపయోగించాలని ప్లాన్ చేసుకోవడం చాలా ముఖ్యం. లిచీ సాధారణంగా వసంతకాలం చివరి నుండి శరదృతువు ప్రారంభం వరకు సీజన్‌లో ఉంటుంది.మార్కెట్లో లీచీని కొనుగోలు చేసేటప్పుడు లేదా చెట్టు నుండి తీసేటప్పుడు, ఒక అంగుళం కంటే పెద్ద వ్యాసం కలిగిన, ప్రకాశవంతమైన, ప్రకాశవంతమైన రంగు చర్మం కలిగిన పండ్లను ఎంచుకోండి. చాలా లీచీలు ఎరుపు రంగులో ఉంటాయి, అయితే కొన్ని రకాలు నారింజ లేదా కొద్దిగా పసుపు రంగులో గులాబీ రంగులో కనిపిస్తాయి.పక్వానికి వచ్చిందో లేదో తనిఖీ చేయడానికి, మీ బొటనవేలితో చర్మంపై సున్నితంగా నొక్కండి. అది కొద్దిగా ఇవ్వాలి. అది చాలా మృదువుగా ఉంటే, అది అతిగా పండినది కావచ్చు. పండిన లీచీలో పచ్చని, పూల వాసన ఉంటుంది. చెడిపోయిన లీచీ సంకేతాలలో గోధుమ రంగు పొట్టు లేదా పండు పగిలిపోయి, ద్రవాన్ని స్రవిస్తుంది లేదా పులియబెట్టిన లేదా వాసన వస్తుంది.

### లిచీని ఎలా తినాలి

పచ్చి లీచీ ఒక రుచికరమైన మరియు రిఫ్రెషింగ్ స్నాక్, అయితే మీరు దానితో చేయగలిగేది చాలా ఉంది. తేలికపాటి చెవ్రే మరియు చెడ్డార్ రకాలతో పూర్తి చేసిన చీజ్ ప్లేట్‌లో పండ్లను కేంద్ర బిందువుగా చేర్చండి. లిచీని సాధారణంగా ఇతర ఉష్ణమండల పండ్లతో పాటు తాజా పండ్ల సలాడ్లలో చేర్చుతారు . ఇది అరటిపండు, కొబ్బరి, మామిడి, పాషన్ ఫ్రూట్ మరియు పైనాపిల్‌తో బాగా జతకడుతుంది. స్ట్రాబెర్రీల మాదిరిగానే ఉపయోగించినప్పుడు, లీచీ గ్రీన్ గార్డెన్ సలాడ్‌లకు కూడా ఆసక్తికరమైన అదనంగా ఉంటుంది. రుచికరమైన అల్పాహారం కోసం మీరు ఓట్‌మీల్‌లో లిచీ మరియు జీడిపప్పును కూడా జోడించవచ్చు.ఆసియా వంటకాల్లో, లీచీ లేదా దాని రసాన్ని సాధారణంగా తీపి సాస్‌లలో రుచికరమైన వంటకాలతో పాటు ఉపయోగిస్తారు. ఈ పండును తీపి మరియు పుల్లని సాస్‌తో స్టైర్-ఫ్రైస్‌లో కూడా చేర్చవచ్చు. చికెన్ మరియు చేపల వంటలలో తరచుగా లీచీ ఉంటుంది మరియు ఇది ఇంట్లో తయారుచేసిన బార్బెక్యూ సాస్ వంటకాల్లో కూడా చోటు చేసుకుంది.అనేక డెజర్ట్‌లు మరియు పానీయాలలో లీచీ ఉంటుంది. ఈ పండ్లను స్మూతీలో కలపవచ్చు లేదా ఈ థాయ్ కొబ్బరి పాలు డెజర్ట్ వంటి తీపి వంటకాలలో వండవచ్చు. చాలా తరచుగా, ఈ పండ్లను చక్కెర మరియు నీటితో మరిగించి లీచీ సిరప్ తయారు చేయడానికి ఉపయోగిస్తారు . ఈ సిరప్ కాక్‌టెయిల్స్, టీ మరియు ఇతర పానీయాలకు అద్భుతమైన స్వీటెనర్. ఐస్ క్రీం లేదా సోర్బెట్‌పై చిలకరించినప్పుడు కూడా ఇది అద్భుతంగా ఉంటుంది.